క్లుప్తంగా

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) రూ. టమోటా 11, వంకాయ 18, బెండ 38, పచ్చిమిర్చి 35, కాకర 35, బీర 40, క్యాలిఫ్లవర్ 28, క్యాబేజీ 13, కారెట్ 25. దొండ 28, ఆలు 20, ఉల్లి 14, గోకర 45, దోస 18, సొర 07, పొట్ల 13, అరటి 09, చిక్కుడు 45, అర్వి 35, మునగ 28, చిలగడదుంప 55, బీట్‌రూట్ 17, కీర 13, ఫ్రెంచ్ బీన్స్ 135, కాప్సికమ్ 40. ఈ ధరలు సోమవారం 9 గంటల వరకు మాత్రమే ఈధరలు అమలులో ఉంటాయి.

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతు బజారుల్లో కూరగాయల ధరలు (కిలో... రూపాయల్లో) టమాట 10, వంకాయ 18, బెండ 38, పచ్చి మిర్చి 35, కాకర 35, బీర 40, క్యాబేజి 13, ఫ్రెంచిబీన్స్ 85–135, క్యారెట్ 25, దొండ 23–28, చిక్కుడు 45, గోకర 45, బీట్‌రూట్ 17, క్యాప్సికం 40, ఆలు 20, దోస 18, సొర 7, పొట్ల 13, ఉల్లి 14 చామగడ్డ 35. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.

గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

సైదాబాద్: సకల దేవతా స్వరూపంగా కొలిచే గోవును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ ప్రాణిగా ప్రకటించాలని అఖిల భారత గోసేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలకృష్ణ గురుస్వామి కోరారు. ఆదివారం ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫౌండేషన్ కార్యాలయాన్ని ఆయన సంస్థ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గో ఆధారిత వ్యవసాయాన్ని, గో ఉత్పత్తులను అందరూ ప్రొత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చంపాపేట: స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రి నిర్వాహకులు ఏర్పాటు చేసే ఉచిత వైద్యశిబిరాలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీఎన్‌రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ కాలనీలో డా''కుమార్ భానూస్ ఆర్థో అండ్ పెయిన్ క్లినిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన సౌభాగ్యనగర్ కాలనీలో ప్రారంభించిన సీసీ రోడ్డు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.



జీ స్కూల్ వద్ద ట్రాఫిక్ జాం

ప్రశాంతంగా 'నీట్'

జాతీయ వైద్య విద్య అర్హత పరీక్ష ఆదివారం హయత్‌నగర్‌లో ప్రశాంతంగా జరిగింది. పోలీస్‌స్టేషన్ పరిధిలోని వండేర్‌షైన్, జీ స్కూల్, సరిత స్కూల్‌లలోని ఐదు కేంద్రాలలో 2478 మంది హాజరవ్వాల్సి ఉండగా 15 మంది అభ్యర్థులు గైరాజయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థుల సందడితోపాటు వాహనాలు ఎక్కువగా రావడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

– హయత్‌నగర్



పరీక్షకు వెలుతున్న అభ్యర్థులు



విద్యార్థులను తనిఖీ చేస్తున్న దృశ్యం

పల్లె రవికుమార్‌కు పలువురి శుభాకాంక్షలు



పల్లె రవికుమార్‌గౌడ్ సన్మానం చేస్తున్న నాగోలు గీత సహకర సంఘం నాయకులు

నాగోలు: తెలంగాణ రాష్ట్ర గౌడ(కల్లుగీత)కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా నియమితులైన పల్లె రవికుమార్‌గౌడ్‌ను ఆదివారం నాగోలు గీత సహకర సంఘం నాయకులు కలసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమ కోసం కృషి చేయడం అభినందనియమని అన్నారు. నాగోలు గీత సహకర సంఘం అధ్యక్షులు రావుల రాజుగౌడ్, కంటికంటి ఎటేష్‌గౌడ్, చెర్కు శ్రీనివాస్‌గౌడ్, పల్లె సీతారాములుగౌడ్, కట్ట ఈశ్వరయ్యగౌడ్, బద్దం మహేందర్‌గౌడ్, పల్లె శ్రీనివాస్‌గౌడ్, చెర్కు చిరంజీవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కిడ్జ్ స్కూల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

హయత్‌నగర్: హయత్‌నగర్‌లోని ఇన్ఫర్మేషన్ కాలనీలో ఏర్పాటు చేసిన కిడ్జ్ స్కూల్‌ను ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వ్యాపార దృష్టితో కాకుండా విద్యార్థును ఉత్తమ పౌరులగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పాఠశాలలు పని చేయాలని సూచించారు. కార్పొరేటర్ కళ్ళెం నవజీవన్‌రెడ్డి, కరస్పాండెంట్ జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలి

మన్సూరాబాద్: సరూర్‌నగర్ స్టేడియం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే యువ సంఘర్షణ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు బుడ్డ సత్యనారాయణ కోరారు. మన్సూరాబాద్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు నినాదనంతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ ఆ విషయాన్ని విస్మరించారని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలతో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిపోయిందని, కేవలం సీఎం కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారు మయమయ్యిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

మున్సిపల్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

చంపాపేట: జీహెచ్‌ఎంసీ పరిధిలోని పలు మున్సిపాలిటీలలో విధులు నిర్వర్తించే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఎన్‌ఎంఆర్‌లుగా గుర్తించి వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర మున్సిపల్ సంఘ అధ్యక్షుడు చిత్రం సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం చంపాపేటలో ఏర్పాటు చేసిన మున్సిపల్ అవుట్ సోర్స్, కాంట్రాక్టు ఉద్యోగుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. మున్సిపాలిటీలలో విధులు నిర్వర్తించే ప్రతీ అవుట్ సోర్సు, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని కేసీఆర్ బహిరంగంగా ప్రకటించి ఇటీవల రూ. 1000లు మాత్రమే వేతనం పెంచుతున్నట్లు ప్రకటించటం కంటితుడుపు చర్య అని ఆవేదన వ్యక్తం చేవారు. ఎల్‌బీనగర్ సర్కిల్ సంఘ నాయకులు వినయ్‌రావు, యాదగిరి, సతీష్, గోపి, స్వప్న, శేఖర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ సభ్యులకు సన్మానం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ లోని వాసవి కాలనిలో అష్టలక్ష్మీ దేవాలయ బ్రహ్మోత్సవాలను విజయవంతం కావడానికి కృషి చేసిన బ్రహ్మోత్సవాల కన్వీనర్ గొరిశెట్టి అరుణ్ సేవలు అభినందనీయం అని ఆలయ చైర్మన్ సోమ సురేష్ అన్నారు. ఆదివారం దేవాలయ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో కమిటీ సభ్యులందరూ కలిసి అరుణ్ ను ఘనంగా సన్మానించారు. చైర్మన్ సోమ సురేష్ మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలకు హైదరాబాద్ నగరం నుండే కాకుండా తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులందరూ కృషి చేశారని తెలిపారు.

గిరిజనుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్రం



అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పిస్తున్న గిరిజన సంఘం నాయకులు

దిల్‌సుఖ్‌నగర్: దేశంలో ఆదివాసీ, గిరిజనుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రామావత్ పాండునాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు మూడవత్ గోపినాయక్‌లు అన్నారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు 99 వ వర్ధంతి సందర్భంగా ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీ వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గిరిజలకు అందవలిసిన సంక్షేమ పథకాలు వారికీ అందకుండా, జనాభా ప్రకారం రిజర్వేషన్ పెంపుదలను అడ్డుకుంటున్నది బీజేపీ ప్రభుత్వమే అని విమర్శించారు. సీఐటీయూ నాయకులు ఎల్లయ్య, వీరయ్య, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు కాళ్ళ జంగయ్య, పద్మ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంక సభను విజయవంతం చేయాలి



నాగోలులో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మంజులరెడ్డి..

నాగోలు: నిరుద్యోగుల కోసం సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం జరిగే యువ సంఘర్షణ సభకు యువత భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాగోలు డివిజన్ నాయకులు మంజులరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నాగోలు డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీ, లలితనగర్, సర్వేనెంబర్ 58లో ప్రచారం నిర్వహించారు. సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్, యువ సంఘర్షణ సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ హాజరవుతన్నందున యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలి

హస్తినాపురం: స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించి వాటిని వినియోగించుకున్నప్పుడే గ్రామీణ ప్రాంత ఉత్పత్తిదారులు అభివృద్ధి చెందుతారని భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. ఆదివారం రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలను స్థానిక ఉత్పత్తుల కేంద్రం నిర్వాహకులు భరత్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు ప్రభాకర్, శారద, ధీరజ్, శ్రీనివాసరావు, రమేశ్‌రెడ్డి, కాంతారావు, హరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మామిడి హరికృష్ణ

చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

నాగోలు: సరూర్‌నగర్ చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. సరూర్‌నగర్ చెరువులో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికులు సరూర్‌నగర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సరూర్‌నగర్ పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతి చెందిన వ్యక్తి దగ్గర ఎలాంటి ఆధారాలు లభించలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు.

